ఈ హీరో జర్నీ ఓ హిస్టరీ!

ఒక హీరోను చూడటానికి థియేటర్‌కు జనం వస్తారు.. కానీ ఒక హీరో మూవీ వస్తుందంటే దేశం మొత్తం వెయిట్ చేస్తుంది. ఒకప్పుడు తెలుగు సినిమాల్లో ఓ కామన్ హీరోగా కెరీర్ స్టార్ట్ చేసిన ఓ కుర్రాడు.. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఫ్యాన్స్ వెయిట్ చేసే పాన్ ఇండియా స్టార్‌గా ఎలా మారాడు? ఒక మూవీ కోసం ఏకంగా సంవత్సరాల పాటు టైమ్ కేటాయించి.. తన కెరీర్‌నే రిస్క్‌లో పెట్టి.. చివరికి ఇండియన్ సినిమా హిస్టరీలో తనకంటూ ఓ స్పెషల్ చాప్టర్ ఎలా క్రియేట్ చేశాడు?. అతనే డార్లింగ్.. అతనే రెబల్ స్టార్.. మన ప్రభాస్. అక్టోబర్ 23.. ప్రభాస్ బర్త్‌డే. ఈ ఒక్క రోజు డార్లింగ్ ఫ్యాన్స్‌కు ఓ ఫెస్టివల్‌లా ఉంటుంది. కానీ ప్రభాస్ బర్త్‌డేను కేవలం ఓ స్టార్ బర్త్‌డేగా సెలబ్రేట్ చేసుకోవడం కంటే.. ఈ స్టేజ్‌కి రావడానికి అతను చేసిన జర్నీని తెలుసుకోవడం ఇంకా ఇంట్రెస్టింగ్.

© 2026 Bharath Samachar